WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు పత్రికా వార్తలు రాయగలిగిన కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబరు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

ఆదివారం 20 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# అన్నదాత కోసం బీఆర్ఎస్ పోరు

- రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్‌పై నిరసనలు
- నేడు అన్ని మండలకేంద్రాల్లో కార్యక్రమాలు
- రేవంత్ సర్కారు తీరును ఎండగట్టాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- కదంతొక్కనున్న రైతాంగం

2



# పాలకుర్తిలో ఉద్రిక్తం

- ఎంజీఎంలో చికిత్స పొందుతూ శ్రీను మృత్యువాత
- పోలీస్‌స్టేషన్ ఎదుట బంధువులు, తండావాసులు, గిరిజన, ప్రజా సంఘాల ధర్నా
- ఎస్సై, సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్



**పాలకుర్తి రూరల్**

పాలకుర్తి మండలం కొండాపురం శివారు మేకలతండాకు చెందిన లకావత్ శ్రీను(22) మృతితో ఒక్కసారిగా పాలకుర్తిలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బంధువులు, తండావాసులతోపాటు గిరిజన ప్రజాసంఘాలు, సీపీఎం, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట సుమారు 5 గంటలపాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మేకల తండవాసులు, బంధువుల పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. శ్రీను మృతికి కారణమైన ఎస్సై, సీఐని సస్పెండ్ చేయడంతోపాటు పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఎస్సై సాయి ప్రసన్నకుమార్‌తో శ్రీనును కొట్టించిన పాలకుర్తి మాజీ - మిగతా2లో

# పాలకుర్తిలో ఉద్రిక్తం

-మొదటిపేజీ తరువాయి

సర్పంచ్ వీరమనేని యాకాంతారావుపై కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు బానోత్ మహేందర్, ధరావత్ రాజేశ్‌నాయక్, లకావత్ నాగరాజు, వెంకట్ డిమాండ్ చేశారు. ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో కమిషనరేట్ ఏసీపీలు, సీఐలు, ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. మృతదేహాన్ని పోలీస్‌స్టేషన్ ఎదుటే కాలబెడతామని బంధువులు కట్టెలు తెచ్చి నిప్పంటించారు. జనగామ డీసీపీ కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషాతో ఫోన్‌లో ప్రజా, గిరిజన సంఘాల నాయకులతో మాట్లాడించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా అందేలా కృషి చేస్తానని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

సంబంధిత అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌తోపాటు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ.. శ్రీను మృతికి కారణమైన ఆరుగురిపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఘటనకు బాధ్యులైన సంబంధిత అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన కారులు ధర్నా విరమించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేశ్, రాపర్తి సోమయ్య, చిట్యాల సోమన్న ఘటనకు బాధ్యులైన ఎస్సై, సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ నాయకుడిని కాపాడే ప్రయత్నంలో పోలీసులు**

శ్రీను మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకుడిపై కేసు పెట్టకుండా కాపాడే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారని కుటుంబసభ్యులు, బంధువులు ప్రజా, గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. శ్రీను మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకుడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, హుస్సేన్‌పై కేసు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య, గిరిజన సంఘాల నాయకుడు మహేందర్‌నాయక్ డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ముగిసిన అంత్యక్రియలు**

శ్రీను అంత్యక్రియలు స్వగ్రామమైన మేకలతండాలో శనివారం రాత్రి ముగిశాయి. శ్రీను మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన నుంచి వయా వర్ధన్నపేట, జఫర్‌గఢ్ మీదుగా బమ్మెర పెద్దతండా బీ నుంచి మేకల తండాకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో పెద్దతండా బీ వద్ద మేకల తండావాసులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ గిరిజన సంఘాల నాయకులు, తండావాసులతో మాట్లాడి రాజీ కుదిర్చి, శ్రీను కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దీంతో తండావాసులు శ్రీను మృతదేహాన్ని మేకలతండాకు తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. పోలీసులు భారీగా మోహరించారు.

**ఆరుగురిపై కేసు నమోదు**

లకావత్ శ్రీను సోదరుడు సోమన్న ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. టీఎస్‌కేతండాకు చెందిన గుగులోత్ హుస్సేన్, గుగులోత్ విజయ, నర్సింగపురం తండాకు చెందిన మాలోత్ వినోద్, భూక్యా మహేశ్, మాలోత్ మంగ్తి, నూనావత్ గణేశ్‌పై కేసు నమోదు చేశామన్నారు.

## అన్నదాత కోసం బీఆర్ఎస్ పోరు..

హనుమకొండ

అన్నదాతల కోసం బీఆర్ఎస్ మరో పోరుకు సిద్ధమైంది. వానకాలం సీజన్‌లో రైతు భరోసా ఇవ్వమంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలు, రైతుభరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నేడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నది. ఈ మేరకు మాజీ మంత్రులు, అన్ని జిల్లాల బీఆర్ఎస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ నిరసనలకు సిద్ధమవుతుండగా పెద్ద సంఖ్యలో రైతాంగం తరలివచ్చి కదంతొక్కనున్నది. రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆదివారం ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. గత ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు(రెండు సీజన్లు కలిపి) ఇస్తే తాము ఎకరాకు రూ.15వేల రైతుభరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, వరుస ద్రోహాలను ఎండగట్టేందుకు రైతాంగం నేడు కదంతొక్కనున్నది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రైతాంగాన్ని ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎకరాకు రూ.5వేల చొప్పన రైతుల ఖాతాల్లో జమచేసేది. అయితే గత ప్రభుత్వం కంటే పెంచి రూ.15వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు ఎగవేత ధోరణిలో స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రే మాట్లాడిన నేపథ్యంలో రైతాంగానికి అండగా నిలువాలని భావించింది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను రైతాంగానికి గుర్తుచేయడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తలపెట్టిన నిరసనలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**హుస్నాబాద్ :** మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్..ఎస్ఐ మహేష్ మరియు షీటీమ్ బృందం.. మహిళల సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో దయల్ 100 కు కాల్ చేయాలి. విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నతంగా ఎదుగుతారు. ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి. తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు.. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషన ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, దయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే దయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందిం చాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విశ్వనాథం, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్.మరియు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా పట్టివేత



**శాయంపేట అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :**
15 లీటర్ల గుడుంబాను స్వాధీనపరచుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ప్రగతి సింగారం, వసంతపూర్, గ్రామాల్లో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గంగిరేని గూడెం గ్రామానికి చెందిన బానోతు రమేష్ అనే వ్యక్తి ఇంటి వద్ద గుడుంబా తయారు చేసి, విక్రయానికి వెళ్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి చేరుకొని తన ఇంటి వద్దకు వెళ్ళగానే, పోలీసువారిని గమనించి తన వద్ద ఉన్న గుడుంబా ప్యాకెట్లను అక్కడ పడవేసి పారిపోతున్నాడు. వెంటనే అతన్ని పట్టుకొని అతని వద్ద ఉన్న 15 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి నిందితున్నీ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేశామని తెలిపారు.

# హై లెవెల్ బ్రిడ్జి టెండర్ ప్రక్రియకు మార్గం సుగుమం



**గార్ల, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) :**
ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఈరోజు హైదరాబాదులో పంచాయతీరాజ్ శాఖామాత్యులు అనసూయ అలియాస్ సీతక్క ను ఈ ఎన్ సి పంచాయతీరాజ్ కార్యదర్శి కనకరావు ని కలిసి గార్ల మండలం రాంపురం బ్రిడ్జి 15 కోట్లు జీవో ఉన్నప్పటికీ వాటికి సంబంధించి నిధులు గవర్నమెంట్ మంజూరీ చేయని కారణంగా, టెండర్లు పిలవకుండా జీవో నిలుపుదల చేసినారు, ఈ విషయమై ఎమ్మెల్యేకు సంబంధించిన నిధులు వెంటనే మంజూరీ చేస్తూ టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి సీతక్క నీ మరియు ఈఎన్ సి పంచాయతీరాజ్ ను కోరగా వారు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిని కలిసిన ఉత్సవ కమిటీ

**వరంగల్ సిటీ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**
దీపావళి పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 30వ తేదీన ఉర్సు గుట్ట, కుడా మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవానికి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం నరకాసురవధ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నరకాసుర వధ ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలుగకుండా తగు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. అధ్యక్షుడు మరుపల్ల రవి మాట్లాడుతూ 58 అడుగుల ఎత్తుతో తయారుచేసిన నరకాసుర విగ్రహాన్ని బాంబులు అమర్చి ముఖ్య అతిథిచే వధ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారులతో



పాటు దాదాపు 20 వేల మంది ప్రజలు హాజరవుతారని అన్నారు. ఇట్టి ఉత్సవాలకు విశిష్ట అతిథిగా రావాల్సిందిగా పోలీస్ కమిషనర్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి ఆవునూరి రాంమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ లు దూడే బాలకొమురెల్లి, సభ్యులు తవుటం నర్సింహా పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా శాంతి కుమార్

**గార్ల, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) :**
ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ టి డబ్ల్యు జేఏ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాలోత్ శాంతి కుమార్ను ఏకగ్రీవంగా నియమిస్తూ శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ శివారు తిర్లాపురం కు చెందిన మాలోత్ శాంతి కుమార్ గత కొంతకాలంగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నందుకు ఆయన సేవలను గుర్తించి, భవిష్యత్తులో ట్రైబల్ జర్నలిస్టుల కోసం మరింత పోరాటాలను బలోపేతం చేసేందుకు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.. తన నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భానోత్ వెంకన్న నాయక్, బానోత్ భగవాన్ నాయక్ రాష్ట్ర కోశాధికారి తేజవతి భీముడు నాయక్, జిల్లా రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను వమ్ము చేయకుండా రుణపడి ఉంటానని, ట్రైబల్ జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిస్తానని శాంతి కుమార్ తెలిపారు.



# ఎండు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**– తవేరా వెహికల్ సీజ్**

**ఆత్మకూరు, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):**
ఎండు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ సర్కిల్ వద్ద నేషనల్ హై వే పై వాహనాల తనిఖీ చేస్తుండగా తవేరా వెహికల్ లో అనుమానంగా కనిపించి పారిపోయే ప్రయత్నం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మహబూబాబాద్ జిల్లా గార్ల గ్రామానికి చెందిన మందనపు సుభాష్ వృత్తి రీత్యా డ్రైవర్ గా పని చేసేవాడు. ఇతని తండ్రి వ్యవసాయం, తల్లి, భార్య కూలి పని చేస్తూ ఉంటారు. ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. 2023 సంవత్సరంలో అనుభోజు సాయి అను అతను మరియు అతని ఫ్రెండ్స్ ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన వెంకట్, బన్నీ అనే వారితో




పరిచయం ఏర్పడింది. ఎక్కువ కిరాయి ఇప్పిస్తామని వాళ్ళు పలు మార్లు ఒరిస్సా రాష్ట్రానికి తీసుకెళ్లి గంజాయి బస్తాలు కారులో వేసి భద్రాచలం, మహబూబాబాద్ మీదుగా బాలాజీ నగర్ ఘట్కేసర్ చేరుకున్నారు. ఈ విధంగా రెండు మూడు సార్లు ఎక్కువ కిరాయి వస్తుందని గంజాయి రవాణా కు కిరాయికి వెళ్ళాడు. ఇదే విధంగా శనివారం రోజున గంజాయి తరలిస్తుండగా గూడెప్పాడ్ వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. న్యూస్ పేపర్ లో చుట్టిన రెండు ప్యాకెట్స్ లలో 3 కిలోల గంజాయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాని విలువ 75000 లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డైరీ ల పంపిణి

**-ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం విద్య**

**కేసముద్రం, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 70మంది విద్యార్థులకు ఐదు వేల విలువైన డైరీలను గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్ విద్యార్థులకు అందేజేశారు.. ఈ కార్యక్రమం లో భరత్ మాట్లాడుతూ భవిష్యత్తు అంత చదువుదే, ప్రపంచన్ని మార్చాగలిగే శక్తివంతమైన ఆయుధమే విద్య, చదువు మన తలరాతను మారుస్తుంది. ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలి ఎదగాలి, ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక చిన్నారి, ఒక టీచర్ మాత్రమే ఈ ప్రపంచను మార్చగలరు అని ఈ సందర్బంగా తెలిపారు.అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి భవిష్యత్తు లో నా వంతు సాయ సహకారాలను అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు రమ దేవి



స్కూల్ చైర్మన్ హసీనా, ఉపాధ్యాయులు రాజు ,స్వామి ,శ్రీనివాస్ ప్రణయ్, సురేష్ ,విజయ్, కుమార్ విద్యార్థిని తల్లిదండ్రులు మోడం రాజు ,సైదులు, రమేష్ సతీష్ ,అరుణ ,రజిత, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 19 ( ప్రజాజ్యోతి ) :**

రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని జఫర్గడ్ మండలం తిమ్మంపేట గ్రామంలో, స్టేషన్ ఘనపూర్ మండలం నమిలికొండ గ్రామంలో, మరియు చిల్పూరు మండల కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని శాసన సభ్యులు కడియం శ్రీహరి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320 రూపాయలు , సాధారణ వడ్లకు 2300రూపాయలు , సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. అందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు చేస్తూ వారికి అండగా ఉంటుందని అన్నారు. డిసెంబర్ 9వ తేది లోపు మొత్తం 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని ఈ సందర్భంగా తెలిపారు. రైతు శ్రేయస్సే



కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పస లేని, పని చేయని కొన్ని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. రాజకీయాలకు, గ్రూపులకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్ గడ్డ ఐకెపి పనితీరు మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. శ్రీనిధి రుణాలు ఇప్పించే విషయాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఐకెపి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్లు , పిఎసిఎస్ చైర్మన్, వ్యవసాయ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, రజాక్ యాదవ్, పోశాల కృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల పంపిణీ

**మరిపెడ,అక్టోబర్19 (ప్రజా జ్యోతి) :**

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి, రెండు, మూడవ తరగతి విద్యార్థులకు సీతారాంపురం కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం వాస్తవ్యులు షేక్ అఫ్జల్, షేక్ తాజుద్దీన్, గంగయ్య, డాక్టర్ ముత్యం. రాకేష్,



లింగయ్య, బల్లెం రవి, యాకూబ్ పాషా, సర్వర్, శ్రీను, మల్సూర్, వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్, కవిత, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు పులుకుర్తి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**దామెర, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):**

దామెర మండలం పులుకుర్తి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1991 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నేడు ఆదివారం జరుపుకుంటున్నట్లు బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు తెలిపారు. 33 సంవత్సరాలు పూర్తి చేసుకుని వివిధ రంగాల్లో స్థిరపడిన వారి జీవితానికి ఎంతో జ్ఞానాన్ని నేర్పిన విజ్ఞాన సరస్వతి కి వచ్చి చదువుకున్న జ్ఞాపకాలు గురువులతో పంచుకోనున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. సర్వేశం రిటైర్డ్ డిప్యూటీ డివో ముఖ్య అతిథిగా, ప్రధానోపాధ్యాయుడు, పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున 1991 పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలు

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల కేంద్రానికి చెందిన గంగావత్ లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.**




**గార్ల, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) :**

గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు మాజీ సర్పంచ్,గార్ల సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనం గా జరిగాయి .ఈ యొక్క వేడుకలు ఇల్లందు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ బాధ్యులు బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్ నాయక్ తన శేషా జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం లో కేకు కోసి నాయకులకు కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమం లో గార్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి శ్రీను,మీగడ శ్రీను,బండారి వెంకట్,తోట కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా బెల్టు దందా

**-ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు విక్రయాలు**
**-పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**
**-నెలవారి మామూళ్ల మత్తులో ఆఫీసర్లు**
**-పేరుకే కిరాణాలు..గుట్టుగా మద్యం బిజినెస్**

**మొగుళ్లపల్లి, అక్టోబర్19 ప్రజాజ్యోతి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి కలిగిన రెండు వైన్ షాపులున్నాయి. అయితే మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వాహకుల దూకుడు మామూలుగా లేదు. ఉదయం 5 గంటలకే మొదలై..రాత్రి ఒంటిగంట వరకు బెల్ట్ షాపుల్లో మద్యం లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతాయి. కానీ బెల్ట్ షాపుల్లో మాత్రం నిరంతరం మద్యం లభించడం గమనార్హం. గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టితే క్షణం ఏటీఎం లాగా కావాల్సిన మద్యం లభిస్తుంది.

**-పేరుకే కిరణాలు..అమ్మేది మద్యం**

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ..లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాప్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులకు ఒక మద్యం దుకాణం, కస్టమర్లకు మరో మద్యం దుకాణం చొప్పున కేటాయించి బెల్ట్ షాపులకు కేటాయించిన మద్యం షాపులో బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో ఇంకా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకున్నప్పటికీ, రాత్రనక, పగలనక మద్యం దొరుకుతుండడంతో..మద్యం ప్రియులు మద్యాన్ని విపరీతంగా తాగుతూ మద్యం మత్తులో ఇంట్లో గొడవలు పెట్టుకుంటూ అర్ధరాత్రి వరకు నానా రభసే సృష్టిస్తున్నారని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామాల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాప్ ల కారణంగా ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది.

**-సంసారాల మద్యం చిచ్చు**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లో చిచ్చు చెలరేగుతుందని, గ్రామాల్లో అధికంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-అధికారుల కనుసన్నల్లోనే బెల్టు షాపులు..**

మండల వ్యాప్తంగా ప్రతి నెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్ షాప్ యజమానులు, ఎక్సైజ్ పోలీస్ అధికారుల అండదండలతో గ్రామ, గ్రామాన వైన్ షాపులను తలపించే విధంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ..దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**-అధిక ధరలకు విక్రయాలు**

మండల కేంద్రంలో ఉన్న మద్యం షాపుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయాలు జరగాల్సి ఉండగా..మద్యం షాప్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి కస్టమర్ల కోసం ఏర్పాటు చేసిన వైన్ షాపులో బ్రాండెడ్ మద్యంతో పాటు బీర్లను అమ్మకపోవడం, చీప్ లిక్కర్లను అమ్మడం ఒకవైపు అయితే..బెల్ట్ షాప్ ల కోసం కేటాయించిన మద్యం షాపులో మాత్రం బ్రాండెడ్ మధ్యాన్ని అధిక ధరలకు బెల్ట్ షాపులకు విక్రయించడం వలన..మద్యం ప్రియులు బెల్ట్ షాప్ లను ఆశ్రయించి మరింత అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేసేలా వైన్ షాప్ యజమానులు ప్లాన్ చేశారు. ఈ ప్లాన్ వర్కౌట్ అవడంతో ఈ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. దీంతో మందుబాబుల జేబుకు చిల్లు పడుతుంది. ఇంత దందా జరుగుతున్న సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా..? వచ్చిన చర్యలు తీసుకోవడం లేదా..? అని ప్రజలు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించాలంటూ మహిళలు బహిరంగంగానే నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు పనిచేసి వచ్చి అలసటతో వారికి అందుబాటులో లేని మద్యం తాగడం ఎందుకని గతంలో ఇండ్లలో ఉండేవారు. కానీ గ్రామాల్లో ఇప్పుడు బెల్ట్ షాపుల వలన కూలి కూలి పని చేసి వచ్చిన డబ్బుతో కుటుంబ యజమాని వచ్చిన డబ్బును మద్యానికి ఖర్చు చేసి ఇంటికి భారమవుతున్నారని, మద్యాన్ని సేవించడం వల్ల ఎందరో ఆడపడుచులు తాళిబొట్లను పోగొట్టుకొని వెధవలుగా మారారని..ఆ పాపం ఈ మద్యం దందా చేసే వ్యక్తులపై మరియు ఈ మద్యం దంధాను అరికట్టలేని అధికారులకు తాకుతుందని ప్రజలు శపిస్తున్నారు.

## పాఠశాలకు పూర్వవిద్యార్థుల మైక్ సెట్ బహుకరణ



**తొర్రూరు,అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) :**

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు శనివారం 1974 -75 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని 50వ సంవత్సరం గడిచిన సందర్భంగా పూర్వ విద్యార్థులు మన్నూరు ఉమా, సొంటి రెడ్డి రాజ నర్సింహారెడ్డి, మంగళపల్లి రామస్వామి లు మైక్ సెట్ బహుకరించారు.ఈ సందర్భంగా పూర్వ గురువులు గంటా రామిరెడ్డి, ఏ.వెంకట రెడ్డి, కె,కిషన్ రావు లను శాలువులతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా అందరు కలుసు కొని తమ కుటుంబ యోగ క్షేమాలను పరస్పరం పలకరించుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందోత్సవాల నడుమ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ గురువు గంటా రామిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించినందుకు సంతోషం ఉందన్నారు. 50 సంవత్సరాల క్రితం అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి విద్యార్థిని అభినంది తమ పూర్వ విద్యార్థుల కుమారులను ,మనుమలు, మనుమరాండ్లను ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాల తర్వాత గుర్తించి పాఠశాలకు మైక్ సెట్ అందించడం సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు


**శాయంపేట అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :**



బి ఆర్ ఎస్ నాయకులు పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని బి ఆర్ ఎస్ పార్టీ మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్ మాజీ ఎంపీటీసీ విజయ విజయ్ కుమార్ అన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో నే మైలారం గ్రామం అభివృద్ధి చెందిందని ప్రజలకు సంక్షేమ పథకాలు రైతులకు రైతుబంధు కళ్యాణ లక్ష్మి ఆసరా పింఛన్లు తదితర పథకాలను టిఆర్ఎస్ హయాంలోనే ప్రజలకు అందాయి అన్నారు.ఇప్పుడు కనీసం పథకాల పేరు కూడా వినబడడం లేదని మా హయాంలోనే దళితులకు ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు పేర్లు నమోదు చేశామని గుర్తు చేశారు. టిఆర్ఎస్ చేసిన పనులను వారు చేసినట్టుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.మేము పెట్టిన పేర్లను తొలగించి మాయమాటలు చెబుతూ ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మీరు మేనిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అభయహస్తం పథకం కింద దళితులకు 12 లక్షలు అమలు చేయాలన్నారు.గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలిచి తొమ్మిది నెలల కాలం అవుతున్న భూపాల్ పల్లి నియోజకవర్గానికి శాయంపేట మండలానికి మైలారం గ్రామానికి ఓరుగ పెట్టిందేమీ లేదని దమ్ముంటే ఆరోగ్యారెంటీలు అమలు చేసి ప్రజా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మారేపల్లి మోహన్ బి ఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల నాయకులు మారేపల్లి కరణ్ బాబు నాయకులు అరికిల్ల వెంకట్ మస్కే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు అగ్రవర్ణ వలసవాదుల కుట్ర

**-బిసి మహిళా మంత్రి కొండా సురేఖమ్మపై తప్పుడు ఆరోపణలతో ఇబ్బందులు**
**-కొండా సురేఖమ్మకు అండగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం**
**-కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి**



**మొగుళ్లపల్లి అక్టోబర్ 19 ప్రజాజ్యోతి:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు వేరే పార్టీ నాయకులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీలో చేరిన అగ్రవర్ణ వలసవాదులు కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగానే బీసీ మహిళా మంత్రి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా ఫైర్ బ్రాండ్, ఓరుగల్లు రుద్రమదేవిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన కొండా సురేఖమ్మపై తప్పుడు ఆరోపణలతో ఇబ్బందులు పెడుతున్నారని, ఇట్టి విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండా సురేఖమ్మకు అండగా ఉండి, కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అన్నారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీటీసీగా, ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీలో ప్రస్థానం మొదలుపెట్టిన కొండా సురేఖమ్మ ప్రజాదారణను చూసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆమెకు శాయంపేట ఎమ్మెల్యేగా టికెట్ ఇస్తే గెలిచి ప్రజాసేవకురాలిగా, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ..వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేశారని కుమారస్వామి తెలిపారు. అలాగే డి లిమిటేషన్ లో భాగంగా శాయంపేట నియోజకవర్గం విడిపోవడంతో పరకాల నుంచి పోటీ చేసి వైయస్సార్ మంత్రివర్గంలో మంత్రిగా చోటు సంపాదించుకొని వరంగల్ అభివృద్దే లక్ష్యంగా పనిచేశారన్నారు. వైయస్సార్ మరణంతో ఆయన మీద ఉన్న అభిమానంతో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆయన మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. దీంతో నమ్మిన వారి కోసం ఎంత దూరానికైనా, పదవుల త్యాగాలకైనా సిద్ధపడే కుటుంబం కొండా కుటుంబమని నిరూపించుకున్నారన్నారు. మళ్లీ వరంగల్ తూర్పు నుంచి రెండు పర్యాయాలు గెలుపొందిన సురేఖమ్మ ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలకు ఆపదొస్తే ఆదుకునే అమ్మగా, ఓర్పులో భూమాతగా, గుణంలో సీతాదేవిగా, రూపంలో పార్వతి దేవిగా, కొండా దంపతుల అభిమానులకు ఆపద సృష్టించే వారిపట్ల కాళికామాతగా పేరు ప్రఖ్యాతులు గాంచి తెలుగు రాష్ట్రాల్లో అభిమానులను, భక్తులను సంపాదించుకున్న ఏకైక కుటుంబం కొండా కుటుంబమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఓరుగల్లు జిల్లాతో పాటు..వివిధ నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో కొండా అభిమానులు ఉంటారని, వారి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కొండా యువసేన నాయకులు పనిచేస్తారని తెలిపారు.

# గార్ల మండల కేంద్రంలో ఘనంగా గీత పనివారాల సంఘం 67వ ఆవిర్భావ దినోత్సవం

-గీత కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమిద్దాం
-గీత పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దోసరి శ్రీరాములు గౌడ్



**గార్ల, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) :**
గార్ల మండల కేంద్రంలోని గీతపనివారల సంఘం 67వ ఆవిర్భావ పతాకావిష్కరణ తోడేటి కొమురయ్య గారి అధ్యక్షతన నిర్వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దోసరి శ్రీరాములు గౌడ్ గారు సంఘం జండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలు ప్రత్యేక్షంగా పరోక్షంగా గీత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు ఎండలో ఎండుతూ వానలో తడుస్తూ అడవిలో చెట్లు గీసే గీత కార్మికుల బ్రతుకు గాలిలో దీపం లాంటిదని అన్నారు ప్రమాదవశస్తూ చెట్టు మీదనుండి పడితే మరణించడమో శాశ్వతంగా వికలాంగుడు కావడమో జగుతున్న క్రమంలో కమ్యూనిస్ట్ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటున్న కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గీత కార్మికుల పరిస్థితులను చూసి చలించి పోయి గీతకార్మికుల హక్కుల సాధన కోసం 1955సంవత్సరంలో ధర్మబిక్షం కృషితో హైదరాబాద్ లో గౌడ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణా రైతంగా సయుధ పోరాట స్ఫూర్తితో దున్నేవాడిదే భూమి గీసే వాడిదే చెట్టు అంటూ ఉద్యమ నినాదం ఊపందుకుంది అన్నారు ఖమ్మం జిల్లా గార్ల మండల కేంద్రం లో 1957 సంవత్సరం లో మొట్టమొదటి మహాసభను సంపేట రామారావు కొమరయ్య ల వంటి గీత సంఘం నాయకుల సహకారంతో మహాసభలు నిర్వహించారని అన్నారు. ఈ మహాసభ లో ధర్మబిక్షం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు పురుషోత్తం రెడ్డి చెట్టు పైనుండి మరణించిన గీత కార్మికునికి 1500/-రూపాయలను వికలాంగుల కు 1000/- రూపాయలను ప్రకటించారు అని అన్నారు 67 సంవత్సరాల సుధీర్ఘ పోరాట చరిత్రలో సంఘం ఎన్నో ఆటు పోట్లను ఎదురుకుందని అన్నారు చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమిని పొందే హక్కును కల్పించి జీవో ను సాధించింది అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రామూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు తండ సతీష్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి గద్దం బాబు గౌడ్, బండారి రమేష్, గౌడ సంఘం నాయకులు తోడేటి శ్రీను గౌడ్, బంధం నాగేశ్వరావు గౌడ్, తండా సందీప్ గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, తోడేటి నాగరాజు గౌడ్, బోడపట్ల చింతయ్య గౌడ్, కత్తి వీరన్న గౌడ్, కత్తి సంపత్ గౌడ్,గన్నేబోయిన కుమార్ గౌడ్ తదితరులు పాల్గున్నారు

# ఏజెన్సీ కోర్ట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించాలి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక. శంకర్



**వెంకటాపురం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలనీ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక. శంకర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా జిల్లా అధికారులను కోరారు. ఈ సందర్భాగా అయన మాట్లాడుతూ..ఏటూర్ నాగారం ఐటిడిఏలో ఏజెన్సీ ఎస్ డి సి నిర్వహించక పోవడంతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ డి సి నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులను కోరారు. ఏజెన్సీ మండలాల్లో తహసీల్దార్ లకు 1/70 చట్టం,పెసా చట్టంపై అవగాహన లేకపోవడంతో చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను గిరిజనేతరులకు పట్టాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంకటాపురం మండలకేంద్రంలో గ్రామ కంఠాల భూములు నేటికి 1/70 చట్టానికి విరుద్ధంగా క్రయ,విక్రయాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై ఎల్ టి అర్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. అక్రమ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని పంచాయితీ,రెవిన్యూ అధికారులను కోరారు. ఏజెన్సీ ఇసుక పాలసీ విధానానికి విరుద్ధంగా రేజింగ్ కాంట్రాక్టర్ లు ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని,జిల్లా అధికారులు చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆగ్రహించారు. రేజింగ్ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఇసుక రిచ్ లు ఐటిడిఏ ద్వారానే నిర్వహించేలా అధికారులు ఇసుక పాలసీని రూపొందించాలని కోరారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇసుక పాలసీ విధానం,భూమాతపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందచేయనున్నట్లు తెలిపారు. గ్రామ కంఠాలు ఆక్రమనకు గురవుతున్నాయని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఉద్యమాల ద్వారానే హక్కులు,చట్టాలు అమలుకు నోచుకుంటాయని హక్కుల కోసం ఆదివాసీలంతా ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.

# పింగిళి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



**తొర్రూరు,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా తొర్రూర్ మండల శాఖ అధ్యక్షులు జినుగ విష్ణవ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గుర్తూర్ మోడల్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పి ఆర్ టి యు అధికారిక అభ్యర్థి శ్రీ పింగిళి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కేవలం పిఆర్టియు ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. గత పీఆర్సీ లో 30 శాతం ఫిట్మెంట్, ఉద్యోగ పదవీ విరమణ వయసు 61 సంవత్సరాలకు పెంచిన రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు, పీఆర్ టీయు నాయకులు జాఫర్ అలీ, కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బాదంప్రవీణ్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్ జీని, జిల్లా పౌరసరఫరాల శాఖ డిఎం రాంపతిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహూకరించారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ను,నూతన కమిటీని డిఎం రాంపతి వారికి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మి రెడ్డి,ప్రధాన కార్యదర్శి సహోదర్ రెడ్డి,కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి దేగల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

-చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19, ప్రజా జ్యోతి :**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఆత్మకూరు మండలం, దామెర మండలం, నడికూడా మండలం,పరకాల టౌన్ , రూరల్ కి చెందిన 19 మంది లబ్ధిదారులకు19.22 లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, 116 మంది లబ్ధిదారులకు 34,15, 500 రూపాయాల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.

# శిధిలావస్థలో ఉన్న పాఠశాల లో విద్యార్థులు

-పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్
-బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 19 ప్రజా జ్యోతి:**
శిధిలావస్థలో ఉన్న పాఠశాలలో ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యార్థులు .మండలం లోని ముల్కనూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిధిలవ్యవస్థ లో ఉన్న పాఠశాల ను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు గత 40 సంరాల క్రితం కట్టించిన ప్రాథమిక పాఠశాల భవనం శిదిలావ్యవస్థ లో వున్నా బడిలో విద్యార్థులకు ప్రమాదం జరుగుతే పట్టించుకునే నాథుడే లేదని ప్రశ్నించారు.ఆ స్కూల్ స్లాబ్ లో ఉన్నా పిచ్చులు ఊడిపోతున్నాయి.ఇసుప రాడ్డులు తుప్పు పట్టి నుజ్జు నుజ్జు అవుతే కూడా పట్టించుకోకుండా... ముట్టుకుంటే గోడలు ఊడిపోయేస్థితిలో ఉండడం కళ్ళకు కట్టినట్టు వుంది .భీమదేవరపల్లి మండలంలో రోడ్లు మరమ్మతులు చేస్తున్నాం గతంలో కంటే ఇప్పుడు రోడ్లు నిధులు ఎక్కువ వచ్చాయి అని ప్రజలకను మభ్యపెడుతున్నారు. అసలు రోడ్లే లేని నరహరి తండకు రోడ్డు ఎందుకు వెయ్యాలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రోడ్లను వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని చిత్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు అని అన్నారు.భీమదేవరపల్లి మండలానికి విద్య ,వైద్యం, ఉపాధి అందించాలని,విద్య లేకుండా వైద్యం లేకుండా మండలం లో ప్రజలు అల్లాడుతా ఉంటే గ్రామ గ్రామాన తిరుగుతా అని చెప్పి రోజుకో జిల్లా తిరుగుతున్న మంత్రి . భారతీయ జనతా పార్టీ నుండి రోజుకో సమస్యను మీ ముందు పెడతాం ప్రజల సమస్యలను తీర్చకపోతే వెంటనే రాజీనామాకు సిద్ధం కావాలని అన్నారు . ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఊసకోయిల కిషన్. మండల ప్రధాన కార్యదర్శులు గుండెల్లి సదానందం. శ్రీరామోజు శ్రీనివాస్. దొంగల వేణు. అంబీర్ కవిత. దొంగల రాణా ప్రతాప్. అయిత సాయి. బైరి సదానందం. గద్ద రాజేందర్. సోప్పరి నవీన్. అలుగు భాస్కర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ పట్టణ మరియు గ్రామీణ ప్రజలకు గమనిక

-బతుకమ్మ కుంట మైదానంలో డ్రైవింగ్ శిక్షణ చర్యలు నిషేధం.



**జనగామ జిల్లా అక్టోబర్ 19(ప్రజాజ్యోతి ):**
జనగామ పట్టణ మరియు రూరల్ ప్రజలకు పోలీసు వారి విన్నపం ఏమనగా నిన్న జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో జరిగిన సంఘటన పై చట్ట పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది. బతుకమ్మ కుంట ప్రదేశంలో ఎలాంటి టూ వీలర్ మరియు ఫోర్ వీలర్ డ్రైవింగ్ శిక్షణ చేపట్టకూడదు. బతుకమ్మ కుంట ప్రదేశం వాకర్స్ మరియు చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంగా మాత్రమే సూచించడం జరిగింది. బట్టలు ఉతకడం చేయరాదు. చిన్న పిల్లలు ఈత కొట్టరాదు.ఎవరైనా బతుకమ్మ కుంటలో నిబంధనలు ఉల్లంఘించి టూ వీలర్ కానీ ఫోర్ వీలర్ కానీ శిక్షణ చేపడితే వారిపై చట్ట రీత్యా కేసు నమోదు తోపాటు కఠిన చర్యలు తప్పవు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేసినట్లయితే ప్రజలు వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు స్ హెచ్ ఓ దామోదర్ రెడ్డి, జనగామ.

# సమస్యపై స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న జిల్లా కాంగ్రెస్ మండల కార్యదర్శి కొమ్మాలు..



**గూడూరు 19 అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :**
మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం లో డ్రైనేజీ నీరు వర్షం పడినప్పుడు వర్షపు నీరు ఎక్కువ రోడ్డుపై ప్రవహిస్తుండడం వలన వచ్చి పోయే వాహనాలు జారి పడటం యాక్సిడెంట్లు కావడం జరుగుతుంది ఈ విషయాన్ని గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మలు దృష్టికి తీసుకువెళ్లగా తాను వెనువెంటనే స్పందించి విషయం తెలుసుకొని అప్పటికప్పుడు జెసిపి రప్పించి రోడ్డుపై నీరు రాకుండా చేయడం జరిగినది అందుకుగాను వద్దెరగూడెం గ్రామ ప్రజలు కొమ్ములు ను ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి ,మండల కార్యదర్శి సూరయ్య, గంగయ్య, టౌన్ కార్యదర్శి సూర్య, శ్రీనివాస్ కుంచపు సాంబయ్య అరకుల కళ్యాణ్ సూర్యవంశం ఓర్సు ప్రసాద్ ఓర్సు వెంకన్న ఓర్సు శ్రీనివాస్ బొంత సాంబయ్య సంపంగి వెంకన్న ఓర్సు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగొద్దు

-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
-చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి



**బచ్చన్నపేట, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో రైతుల ఖాతాలో డబ్బు జమయ్యేలా చూడాలని జనగామ ఎమ్మెల్యే జిల్లా రాజేశ్వర్రెడ్డి అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలం కొడవటూర్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రకాల ధాన్యానికి బోనస్ అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, భారాస మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, బారాస సీనియర్ నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం నాగేశ్వర్రావు, పంచాయతీ కార్యదర్శి రూపచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదలకు చొరవ చూపండి

– వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాయినికి వినతి



**హన్మకొండ, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**
రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేసి, విద్యార్థుల ఉన్నత చదువుల అభివృద్ధికి చొరవ చూపాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండలోని బాలసముద్రంలో గల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కన్వీనర్ హకీం నవీన్, యు.ఎస్.ఎఫ్.ఐ. హనుమకొండ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలోని ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ ,ముస్లిం ,మైనారిటీ పేద విద్యార్థులంతా అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కోవలసి వస్తున్నదని తెలిపారు. ఉన్నత విద్య కొరకు నిర్వహించిన వివిధ ఎంట్రన్స్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించిన పేద విద్యార్థులంతా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ రాక, విద్యాసంస్థలలో డబ్బులు కట్టి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక, ఉన్నత చదువులకు అడ్మిషన్లు పొందలేక, మధ్యలోనే చదువులను మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, ఏ.ఐ. ఎస్.ఎఫ్. జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, యు.ఎస్.ఎఫ్.ఐ. జిల్లా నాయకులు రాకేష్, మరియు శ్రీపతి వినయ్, హర్ష, పి.సతీష్, అర్జున్, వినయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సిపి.





**-ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వద్దు.**

**-వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19, ప్రజా జ్యోతి :**

నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వహించద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గోని శిబిరాన్ని ప్రారంభించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హస్పటల్స్, శరత్ మాక్స్ విజన్ ఐ హస్పటల్స్ సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్ట్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ,ఆర్థోపెడిక్, న్యూరాలజీ, పల్మనాలనీ, మెడికల్ గ్యాస్ట్రో, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచహన మేరకు షూగర్, ఈసిజీ, 2డి ఎకో, సిఎఫ్‌టి, బయండి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని వత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు ద్కెనందిక ఆహారపు అలవాట్లలో మార్పు అవరసమని. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత తనపై వుందని, ఈ వైద్య శిబిరంలో సహకరించిన మెడికవర్, మాక్సీ విజన్ హస్పటల్స్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డిసిపి రవీందర్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్‌తో పాటు ఎసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, వైద్యులు పాల్గోన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**బచ్చన్నపే అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

బచ్చన్నపేట మండలం వీఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్టిబాబు భార్య శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఈదుల కంటి ప్రతాపరెడ్డి, దూడల కనకయ్య గౌడ్, మాజీ వైఎస్ ఎంపీపీ కల్లూరీ అనీల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొనేటి స్వామి, నాయకులు కృష్ణంరాజు, తిరుపతిగౌడ్, ముశిని రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో పలు పథకాల క్రింద కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్, సివిల్, వెహికల్ విభాగాలకు చెందిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ కు సంబంధించి వివిధ పథకాల కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇందుకోసం ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఈ రాజయ్య, ఈ ఈలు మహేందర్, సంతోష్ బాబు, డి ఈలు రంగారావు అజ్మీరా శ్రీకాంత్ సారంగం, శివానంద్ కృష్ణమూర్తి ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బస్టాండ్ జంక్షన్ సుందరీకరణ పనుల పరిశీలన



**ఎల్కతుర్తి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాను సుందరీరణ పనుల్లో చేపట్టాల్సిన పనులను శనివారం తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్ లు పరిశీలించారు. ఇందులో భాగంగా బస్టాండ్ ముందు ఉన్న చిరు వ్యాపారులు టేలాలను ఇతర ప్రాంతాలకు తరలించే విషయంపై వారితో చర్చించారు. టేలా స్థలాల్లో కాంప్లెక్స్ నిర్మించి ఇస్తామని చెప్పారు. ఇప్పుడున్న టేలాలను మడిపల్లి రోడ్డు, పాత టోల్గేట్ సమీపాల్లో ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలను కొనసాగించాలని వారికి సూచించారు. వారం రోజుల్లో టేలాలను తరలించాలని సూచించారు. ఎల్కతుర్తి చౌరస్తాను ఆధునీకరించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఇందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు సుకినె సంతాజీ, డాక్టర్ రమేష్, ముప్పు మహేందర్, అంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఘటనపై న్యాయ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి

**-జై భారత్ ఎస్టి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్**

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :**

జనగామ జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో భార్య భర్తలు గొడవలతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన లాకావత్ శ్రీను శుక్రవారం నాడు పోలీస్ స్టేషన్ ఆవరణ లోనే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనకు కారుకులైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాకాంతరావు పోలీసులపై ఒత్తిడి తీసుకు రాగా స్థానిక సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న అతనిపై చేయి చేసుకోవడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని దీనికి కారుకునులైన యాకాంతరావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, సీఐ, ఎస్ఐ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని సర్వీసు నుండి డిస్మిస్ చేయాలని, ఆత్మహత్య చేసుకున్న లాకావత్ శ్రీను కుటుంబానికి న్యాయం చేసి, 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, జై భారత్ ఎస్టి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్ శనివారం డిమాండ్ చేశారు.



## మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**హన్మకొండ, అక్టోబర్19(ప్రజా జ్యోతి):**

హనుమకొండ నక్కలగుట్ట ప్రాంతానికి చెందిన టెన్నిస్ క్రీడాకారుడు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయుల అభినందన



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :**

జిల్లా స్థాయి పాఠశాల కళామహోత్సవ్ లో భాగంగా జనగామ జిల్లాలో నిర్వహించిన కళా మహోత్సవ్ లో మైమ్ విభాగంలో కొడకండ్లలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాల కళాశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని టి. సంజన జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందటంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

## హిజ్రాలకు ఉచిత వైద్య పరీక్షలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**



నగరంలోని కరీమాబాద్ శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న 60 మంది హిజ్రాలకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం ఓరుగంటి లైలా నివాసంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ బోర్డు, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డా. ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హిజ్రాలనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎస్టిఐ/ హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కలిగి వుండి వాటిపట్ల తగు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి సత్ప్రవర్తనతో బాధ్యతాయుతమైన జీవితాన్ని కలిగి వుండాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి ఈ ప్రాంతంతో వున్న గొప్ప అనుబంధాన్ని గుర్తు చేశారు. అనంతరం హెల్త్ క్యాంప్ వైద్య అధికారులను ఏం.ఏ.ఎస్ సంస్థ అధ్యక్షులు లైలా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్సి కౌన్సిలర్ డా. కీర్తి సతీష్ కుమార్, ఐసిటిసి కౌన్సిలర్ ఏం చంద్రమోహన్, జిల్లా ఐసిటిసి డిఐఎస్ ఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు క్రొవ్వొత్తుల ర్యాలీ..





**-పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు**

**-వరంగల్ సి పి అంబర్ కిషోర్ ఝా.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19, ప్రజా జ్యోతి :**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్ , అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రవితో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.

# భూ సమస్యలు అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి






**- ఎస్సీ,ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి**

**- అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు**

**- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**- జిల్లా కలెక్టర్,ఎస్పీల పనితీరు భేష్ చైర్మన్ కితాబు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి) :**

ఎస్సీ,ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన ఎస్పీ శభరీష్,కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి,రాంబాబు నాయక్,రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్,సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శభరీష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ గౌరవవందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించిన నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు.అనంతరం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ..జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.అన్నిరకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు.ఎస్సీ,ఎస్టీలు ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్ లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలుజరిగేలా చూడాలని, ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు,సిబ్బంది పని చేయాలని హితవు పలికారు.ఎస్సీ,ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తుందని తెలిపారు.ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే,ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు జరుగనున్న నిర్వహించాలని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరిష్ చక్కగా పనిచేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని చైర్మన్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇందుకు గాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ,ఎం.సంపత్ రావు,ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ,బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్,రవీందర్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లాఅధికారులు, మండల తహసిల్దార్లు,ఎంపిడిఓలు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని

## వినూత్నంగా నిరసన తెలిపిన ఏబీవీపీ





**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో వినూత్నంగా విద్యార్థులు పెండింగులో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలనీ కోరుతూ వినూత్నంగా భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా అంటే గత ప్రభుత్వం ప్రభుత్వం రెండు సంవత్సరాలు ఎటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేసి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది అదే రీతిలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు మెంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులి పై చదువుతులకు దూరం అయ్యే విధంగా చేస్తోంది అని మండి పడ్డారు ప్రభుత్వం దగ్గర నిధులు లేకుంటే మేము భిక్షాటన చేసి అయినా నిధులు సమకూర్చుతామని అన్నారు,అలాగే విద్యార్థుల తమ చదువులు పూర్తి చేసుకొని పై చదువులు చదువుదాం అంటే ప్రైవేటు పాఠశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం తో ఎందరో విద్యార్థులు పై చదువులకు దూరం అవుతున్నారని మాట్లాడారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయవలసిందిగా కోరారు లేదంటే ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకం రాకేష్, ఎస్ ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ తిప్పారపు గణేష్, కార్యకర్తలు అఖిల్, శ్రీనివాస్, చరణ్, సిద్దు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడి ఫౌండేషన్, హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్ట్ పంపిణీ

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

జెడి ఫౌండేషన్, హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీఎస్ ఎస్ రాజుపేట స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్ట్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్, పింగిలి కవిత రెడ్డి, పాఠశాల హెచ్ఎం మంగ్య, విద్యార్థినీ ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ పింగిలి కవిత రెడ్డి,విద్యార్థులకు టీ షర్ట్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు జెడి ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందని అన్నారు ఈనాటి విద్యార్థులు పుస్తకాలతో పోటీపడి ప్రయోజకులై సమాజానికి తమ వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. పాఠశాల హెచ్ఎం మంగ్య మాట్లాడుతూ. అక్షర రూపం దాల్చిన సిరా చుక్క వెయ్యి మెదల్ల కదలిక అక్షర జ్ఞానంతో ఖండాంతరాలలో మన ఖ్యాతిని వెదజల్లవచ్చుని విద్యార్థులను మేల్కొలిపారు, ఇట్టి సహాయాన్ని అందిపుచ్చుకున్న విద్యార్థులు వారు సమాజంలో వెలుగుతూ సమాజాన్ని వెలుగులతో




నింపాలని కొనియాడారు జెడి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సురేష్, బిక్షపతి, నలిని, కుచన శ్రీనివాస్, వీరన్న, కృష్ణమూర్తి, రమసాగర్, ఫౌండేషన్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా పథకం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల రాజీనామా చేయాలి**

**-బీఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి,గంధమల్ల నరేందర్**

**బచ్చన్నపేట అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

రైతులకు రైతు భరోసా పథకం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బచ్చన్నపేట బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి,బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ లు అన్నారు. శనివారం బచ్చన్నపేట లో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి పదవులకు రాజీనామా చేయాలన్నారు. గతంలో ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను తెలంగాణ రైతులకు రెండు పంటలకు రైతు బందు పథకం ఇవ్వడం జరుగుతుంది మూడు పంటలకు ఎందుకు ఇవ్వరు అని మాట్లాడం జరిగిందన్నారు. ఈ వర్షాకాలం సీజన్ పంటకు రైతు భరోసా ఇవ్వలేం అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి అప్పటి రైతుబంధు పథకాన్ని ప్రారంభించినప్పటి ఏ సీజన్లో కూడా రైతు బందు రైతు బీమా పథకం ఆపలేదని వారన్నారు అన్నారు.

## ఎంబాడి రవీందర్ మృతి బాధాకరం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**

నగర మాజీ మేయర్, ఆర్య వీర్య ప్రతాపరుద్ర పరస్పర సహాయ సహకార ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎంబాడి రవీందర్ అక్టోబర్ 17న అకాల మరణం చెందారు. వారి మృతికి సంతాప సూచకంగా శనివారం నగరంలోని కరీమాబాద్ లోని ఆర్య వీర్య ప్రతాపరుద్ర పరస్పర సహాయ సహకార సంఘం కార్యవర్గ సభ్యులు ఎంబాడి రవీందర్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల మహా పాదయాత్ర



**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

జాతీయ మాల మానాడు వరంగల్ జిల్లా మున్సిపాలిటీఅంబేద్కర్ సెంటర్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా,దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈనెల అనగా 25-10-24,నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాలల మహా పాదయాత్రనిర్వహించనున్నాం.అట్టి పాదయాత్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఈనెల 25న ప్రారంభం కానున్నది.పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జం పాపారావు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రవి యూత్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ అంకేశ్వరపు రాజు అంకేశ్వరపు రమేష్ వల్లెం ఉదయ్ కావున మాల సోదరులు, సోదరీమణులు తప్పక హాజరు కాగలరని కోరినారు.

## జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన రాజేష్ నాయక్

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :**

జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన బనుక శివరాజ్ యాదవ్ ను శనివారం పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శివరాజ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.